ख) मूर्खपण्डितकथा

कथासंक्षेपः

पूर्वं चत्वारः ब्राह्मणवटव: कान्यकुब्जनगरं गत्वा तत्र द्वादशाब्दानि
पठित्वा अनेकविद्यासु कुशलाः जाताः । ततः ते गुरोरनुज्ञया गृहं प्रति
प्रस्थिताः । अत्रान्तरे तैः द्वौ मार्गौ दृष्टौ। “केन मार्गेण गच्छाम: ?" इति
तेषु चिन्तयत्सु, चतुर्णामेकः पुस्तकमवलोक्य "महाजनो येन गतः स
पन्थाः" इति पठितवान् । तत् श्रुत्वा ते पण्डिताः तस्मिन् समये महाजन:
मृतस्य दाहाय येन मार्गेण श्मशानं प्रति गच्छन्ति तान् अनुसृतवन्तः ।
शमशाने कश्चन गर्दभः दृष्टः । अथ द्वितीयः पुस्तकं दृश्वा "राजद्वारे
श्मशाने च यः तिष्ठति सः बान्धवः" इति पठितवान् । तत् श्रुत्वा ते

गर्दभं बान्धवं मत्वा पूजयन्ति । अत्रान्तरे तत्र उष्ट्र
धर्मेण योजयेत्"
इत्यवोचत् । ते गर्दभम् उष्ट्रस्य ग्रीवायां बबन्धुः । तत्
ज्ञात्वा गर्दभयजमानी
रजकः क्रुद्धः तान् ताडयितुमागतः । अन्त्रातरे ते मूर्खा:
पलायिताः एवं
ते लोकज्ञानरहिताः पण्डिता: निष्फलकर्माणि कृत्वा जनैः
अपहास्यमानाः
स्वदेशं गताः ।



పాఠ్యభాగ సారాంశం

శాస్త్రములందు కుశలులే అయినప్పటికీ, లోకవ్యవహారము, సదాచారము

తెలియనివారు మూర్ఖులైన పండితులవలె నవ్వులపాలు కాగలరు.

ఒకానొక గ్రామంలో నలుగురు బ్రాహ్మణులు ఒకరితో ఒకరు స్నేహభావాన్ని

కలిగియున్నారు. బాల్యంలో వారికి మరియొక దేశం వెళ్లి విద్యను సంపాదించాలనే

కోరిక కలిగింది. అంతట వారందరూ నిశ్చయించుకొని విద్యను అభ్యసించడానికి

కన్యాకుబ్జ నగరానికి వెళ్ళారు. అక్కడ ఒక గురుకులానికి వెళ్ళి విద్యాభ్యాసం చేసారు.

ఈ విధంగా వారందరూ 12 సంవత్సరాలపాటు ఏకాగ్రచిత్తంతో విద్యాభ్యాసం చేసి

అన్ని విద్యలయందు కుశలురులైరి. అంతట వారందరూ కలిసి
“మనం అన్ని
విద్యలలోను నైపుణ్యంగలవారము అయినాము. కాబట్టి మన
గురువునకు తెలియజేసి
మన దేశానికి వెడదాం.” అనుకున్నారు. ఆ విధంగానే
చేయాలని నిశ్చయించుకొని,
ఆ బ్రాహ్మణులు గురువునకు తెలియజేసి గురువు అనుమతిని
పొంది పుస్తకములను
తీసుకొని బయలుదేరారు.
వారలా కొంతదూరం ప్రయాణించగానే రెండు దారులు
కనిపించాయి. ఎటు
వెళ్ళాలో తెలియక అక్కడే కూర్చుండిపోయారు. ఇంతలో
ఒకడు గ్రంథాన్ని తెరిచి
ఎక్కువమంది జనులు ప్రయాణించిన మార్గమే సరియైన
మార్గం అని చదివాడు.

అదేరోజు ఆ ఊరిలో ఉన్న ఒక వ్యాపారస్థుని కుమారుడు మరణించాడు. ఆతని దహన క్రియల కోసం అనేకమంది జనుల సమూహం ఆ మార్గం గుండా శ్మశానానికి వెడుతున్నది. వారు నలుగురూ వారి వెనుకనే శ్మశానానికి వెళ్ళడం ప్రారంభించారు.

అంతలో వారికి దారిలో గాడిద ఒకటి కనిపించింది. అప్పుడు రెండవవాడు పుస్తకాన్ని తెరిచి చూసాడు. ఉత్సవములందు, ఆపదలు ప్రాప్తించినప్పుడు, కరువులోను, శత్రువులతో కలహములు వచ్చినప్పుడు, రాజద్వారములోను, శ్మశానములోను ఎవరైతే నీతో నిలిచియుంటారో వారే నిజమైన బంధువులు అని అన్నారు. కాబట్టి ఇది మన బంధువు అని చెప్పాడు. వెంటనే ఒకడు దాని మెడను కౌగలించుకున్నాడు.

మరియొకడు దాని పాదాలను కడుగుతున్నాడు. అదే

సమయంలో ఒక ఒంటె వేగంగా

వెడుతూ వారికి కనిపించింది. వారు ఇదేమిటనుకున్నారు,

అప్పుడు మూడవవాడు

పుస్తకం చూసి ధర్మం వేగంగా వెడుతుంది కాబట్టి ఇది ధర్మం

అన్నాడు. నాలుగవవాడు

ధర్మానికి ఇష్టమైన దానిని జోడించాలి అన్నాడు. వెంటనే వారు

గాడిదను ఒంటె

మెడకు వేసి కట్టారు.

అప్పుడు ఎవడో ఒకడు వెళ్ళి దాని యజమానియైన

చాకలివానికి చెప్పాడు.

చాకలివాడు ఆ తెలివితక్కువ పండితులను కొట్టడానికి

వచ్చేలోగా వారందరు అక్కడి

నుండి పారిపోయారు. కొద్దిదూరంపోయి వారు ఒక నదిని

చేరుకున్నారు. ఆ నదీ

ప్రవాహంలో ఒక పలాశపు చెట్టు యొక్క ఆకు కొట్టుకువస్తూ

కనిపించింది. దానిని

చూసి ఒక పండితుడు ఆ వచ్చేది మనలను రక్షిస్తుంది, అని

చెప్పి దానిపైకి దూకాడు.

నదీ ప్రవాహంలో కొట్టుకుపోతున్న వాడిని ఇంకొక పండితుడు

జుట్టు పట్టుకుని ఇలా

అన్నాడు. మొత్తమంతా నాశనమైపోతున్నప్పుడు పండితుడు

సగభాగం వదిలిపెట్టి,

సగభాగాన్ని అయినా రక్షిస్తాడు. ఆ సగంతోనే పనిని పూర్తి

చేస్తాడు. పూర్తి నాశనం

భరింపలేనిది కదా అని చెప్పి వాడి తలను నరికివేసాడు.

తరువాత వారు తిరిగి వెళ్ళి ఒక గ్రామానికి చేరుకున్నారు.

అక్కడ వారిని

గ్రామీణులు ఆహ్వానించి విడివిడిగా తమ ఇళ్ళకు తీసుకొని

వెళ్ళారు. వారిలో ఒకరికి

ఒక ఇంటిలో పొడుగుగా దారములవలెయున్న పదార్థాన్ని

నేతితో కలిపి వడ్డించారు.

దానిని చూసి బాగా ఆలోచించి పండితుడు పొడుగుగా

దారములవలె ఉన్నది

నశించిపోతుందని పలికి ఆ భోజనాన్ని వదిలి వెళ్ళిపోయాడు.

(అనగా ఆలోచించలేని

వాడు, ఏదైనా పనిచేయడానికి ఎక్కువ సమయాన్ని

తీసుకున్నప్పుడు నశించిపోతుంది

అని భావం)

అదేవిధంగా రెండవవాడికి పూరీలు వడ్డించారు. వాటిని చూసి

విశాలంగా

విస్తరించి ఉన్నవి ఎక్కువకాలం ఉండవని పలికి దానిని

నిరాకరించి వెళ్ళిపోయాడు.

(బాగా విస్తరించియున్నది. అనగా ఏదైనా వ్యాపారం ఒకేసారి

ఎక్కువగా విస్తరిస్తే,

అది ఎక్కువకాలం నిలువదు అని భావం. కానీ తెలివితక్కువ

పండితుడు దానిని భోజనానికి ఆపాదించాడు.) మూడవవానికి

గారెలు భోజనంలో

వడ్డించారు. ఆ పండితుడు కూడా కన్నములున్నచో ఆపదలు

రెట్టింపు కాగలవని

పలికి ఆ భోజనాన్ని వదిలి వెళ్ళిపోయాడు. (అన్న దానికి

లోపాలు, తప్పులు

అని అర్థం. అనగా చేసే పనిలో లోపాలున్నా, తప్పులున్నా

ఆపదలు రెట్టింపవుతాయి

అని భావం. కానీ మూర్ఛ పండితుడు గారెకున్న కన్నాన్ని

చూసి ఈ మాటలు పలికాడు)

ఈ విధంగా ఆ ముగ్గురు పండితులు ఆకలితో బాధపడుతూ

అందరిచే ఎగతాళి

చేయబడుతూ, అక్కడి నుండి తమ దేశానికి వెళ్ళిపోయారు.

శాస్త్రములందు కుశలులే అయినప్పటికీ, లోకవ్యవహారము

సదాచారము తెలియనివారు మూర్ఖులైన పండితులవలె

నవ్వులపాలు కాగలరు.